# ఉచ్చు

-ఎలికట్టె శంకర్‌రావు

'**ఊ**ల్లె ఏమన్న దాని పెట్టుకున్నావా ఏందయా? ఎప్పుడనంగ పోయినవ్? నల్లగొండకు పోత అన్నవ్... అదన్న యాదికుందా? ఏమ్మనిషో ఏమో ఎటు పోతె అటే'

ఎండకాలం... ఎండలు సరిపోను ముదిరినయ్. ఓ నాడు... నాలుగైదు దినాల కింద పైటాల్ల మంచ కింద కూసోని తినుకుంట.

'ఈ పాలి కూరగాయలేద్దామమా. పైసమొకం చూడక పానం ఆవురావురమంటుంది. ఒక ఎండ కాలం కష్టపడితే పిల్ల కాలేజీ ఫీజు మందం ఎల్తయ్' అన్నడు చలపతి.

'ఏందీ కూరగాయలా? ఎంత బుద్ధి పుట్టింది నీకు? అయినా మండే ఎండకాలం నీళ్లంటయా కూరగాయల తోటకు?' అడిగింది సుమతమ్మ.

'ఏమమా! గింత ఇకమతు లేకపోతే ఎట్లా! ఇన్నాటి కాలమా ఇది. 20 ఏండ్ల కింద నిండంగ చూసిన చెరువు మొన్ననే గదా నిండింది. దాని పుణ్యమే గదా నాలుగు బస్తాల ఒడ్లు పండించుకొని ఇంట్లేసుకుంది' అన్నడు.

మూలకున్న ఒడ్ల బస్తాలను చూసి సుమతమ్మ మురిసిపోయింది. నీళ్లు దొరుకుతయన్న ధైర్యం వచ్చింది.

'ఎన్టీ రామారావు కాలువ బొందలు తొవ్విండు. మళ్ల ముఖ్యమంత్రి వై.ఎస్. చెర్లు నింపిండు. సర్కారోడు కూడా తెలిసో తెల్వకో ఓ మంచి పని చేస్తడు లేమా' అన్నడు.

ఎర్రగూడెం చెర్లకు నీళ్లొచ్చినంక చుట్టుపక్కల బోరు గుంతల్లో నీల్లు కనపడ్డయ్. అంతకు ముందు పానం లేనట్లుగా పోసిన బోర్లు కూడా జల తగిలే సరికి చిమ్మిచ్చికొట్టినయ్. ఊల్లె పండుకున్నోల్లు కూడా లేసి అర్కకట్టింద్రు. ఇన్ని ఇత్తులు కండ్ల జూసింద్రు.

ఇంత కాలానికి చెరువు నిండింది. ఇంక నాలుగేండ్లకైనా పక్కాగా చెరువులు నింపుతరన్న ఆశ పుట్టింది.

ఆ ఆశతోటే చలపతికి కూరగాయల మొక్కలు వేయాలనిపించింది. అదే మాట చెప్పిండు సుమతమ్మతోని. ఆమె సరే అన్నది.

ఇయ్యాల పొద్దున్నే నల్లగొండకు పోయి ఇత్తనాలు, పురుగు మందులు తెస్త అన్నడు. మాటన్నడుగని, లేచి ఊల్లెకల్ల పోయినోడు ఇగో ఇప్పుడొచ్చిండు.

భార్య అట్ల నిలదీసి అడిగేసరికి కొద్దిసేపు ఊకుండు. తరువాత 'ఊల్లెకు పోయిన ఆళ్లు ఈళ్లు మాట్లాడుతుంటే పొద్దుపాయె. ఇంతపెట్టు... తిని... బంటోల్ల ఆటో ఉన్నాలే ఎక్కుత అన్నడు. సుమతమ్మ ఇంక రెట్టించకుండా అన్నం పెట్టింది.

చలపతి తినుకుంట, 'ఊరిబైట కొత్తిండ్లు లేవూ... అవే ఇందిరమ్మ ఇండ్లు, అయిపాడుగాను ఇండ్లు కావు పిట్టగూళ్లు కావు. ఏడికాడికి ఆగిపోయినయ్. అస్తరుకారు లేదు. దర్వాజలు లేవు... మండలానికి పోతేనేమో ఆ నా కొడుకు బిల్లులియ్యటానికి నానా తంటాలు పెడుతుండె. ఆ గింతల్నే ఎంగిలి మెతుకు లకు ఆశపడుతుంద్రి. చాతనైనోడు తిరిగి అల్లకు సల్లబుచ్చి బిల్లులు తెచ్చుకుండు. చాతగానోడు వదిలి పెట్టి కూసుండు' అన్నడు.

## శిల మనసు

**రా**ళ్ళల్లో దాగి కూడా
కొన్ని కదలికలుంటాయి
రాపిడి స్పర్శలో అవి
రవ్వలుగా తేలుతాయి
ఓ చిన్న కవితా వాక్యం
కోటగోడల్ని దాటి కోమల
మనస్సును మార్చినట్లు
చీకటి గుహల్లో రాతి తుంపర్లే
కొన్ని శిలా మూర్తుల్ని చెక్కినట్లు
రాళ్ళు కూడా కనిపించేంత
కఠిన జడపదార్థాలు కావు
కాల పవనాలు కూడా వాటిపై
తమ గుర్తులను శాశ్వత
సంతకాలుగా వదలి వెళ్తాయి.

-డా॥ జరీనా బేగం

సుమతమ్మ ఇనుకుంట సల్లబొట్టు తీసుకొచ్చి కంచం పక్కన పెట్టింది.

'ఆ ఇండ్లకు మూడు రంగులు యెయ్యాలంట. ఇప్పుడు కొత్త ఫిటింగు పెట్టిండ్రు, ఇల్లు ఎట్లున్నా ఏం లేదుకని మూడు రంగులు, ఇందిరమ్మ బొమ్మ పెట్టాలంట. అట్లయితేనే బిల్లు చేతుల పడతదని సర్కారోని మాటంట!' చలపతి తినుకుంట చెపుతనే ఉండు.

సుమతమ్మ ఊకొడుతుంది.

'అస్తరుకారు, సున్నాలులేని ఇండ్లకు ఇందిరమ్మ బొమ్మ లేస్తుంటే చూసుకుంట ఉన్న' చివరికి చలపతి చెప్పిండు అందుకే ఆలస్యమైంది అన్నట్టుగా.

ఇట్లాంటి సర్కారు పనులు, హడావుడి ఊల్లె ఎప్పుడుండేదే. పావలా లబ్ధికి పొంటె నీల్లుడు. ఇంటి కొచ్చి దుమ్మెత్తిపోసుడు. సుమతమ్మ ఇనని ముచ్చట్లా?

చలపతి లేచి చెయ్యి కడుక్కుండు.

'పోయ్యొస్త మరి' అనంగనే సుమతమ్మ పైసలు తెచ్చి పెనిమిటి చేతికిచ్చింది.

'ఇత్తనాలు చూసి తీస్కరా. కొంపలు ముంచే ముండా కొడుకుల దగ్గర తెస్తే అయ్యి మొలవవు. మొలిసినా కాయగాయదు.' మొగనికి జాగ్రత్తలు చెప్పింది.

'మన బొర్రోని దుకాణం తెస్త. అదైతేనే ఈసలం మాసం దొబ్బినా... ఇచ్చిన దాంట్లె ఇంత నాయ ముంటది' చెప్పులేసుకుండు చలపతి.

❖ ❖ ❖

నల్లగొండల ఇత్తనాలు తీసుకొచ్చిన చలపతికి ఎప్పుడెప్పుడు యెయ్యాల్నా అని ఆరాటంగా ఉంది. తెల్లారి పొద్దున్నే మొకం కడిగినంక, 'ఇయ్యాల మోటారు చాలుజేసి ఓ బిల్ల తడుపుత' అన్నడు.

సుమతమ్మకు సంబూరమైంది. అంతల్లనే యాదికొచ్చినట్టు 'ఇయ్యాల మంగళవారం కదయ్యా మంచిరోజేనంటవా' అన్నది.

చలపతి ముసిముసిగా నవ్విండు. 'అట్లాంటి యేం పెట్టుకోకమ్మా. కష్టం చేసుకుంటోనికి కాలం కలిసి రావాలెగాని తిథులు, నచ్చత్రాలు కాదు. ఆ చాదస్తాలు పెట్టుకుంటే మన యవుసాయాలు ముందలపడవు' అన్నడు.

సుమతమ్మ గమ్మున ఉంది. వారం రోజూ చూసుకుంటే తప్పేందంటా. కలిసిరావాలనేగా కోరుకునేది అనుకుంది మనసులోనే.

## వేణుగానము (గేయమాలిక)

మాధవుడూదె వేణువు
మధురముగా బృందావనమ్మునన్,
రయమున చుట్టు చేరిరి
గోపికలందరు మంత్రముగ్ధులై,
మాటలు చేష్టలుడిగిరి
వారలందుర తద్గాన మాధురిన్,
కరగిన శిలల్ నేరుగపారి
ప్రక్షాళన చేసె నా పవిత్ర పాదయుగ్మమున్!
గాలి తిమ్మెరల్ వీవెనలూచె నెమ్మదిగ
గోపికల్స్వేద తీర్చుగావుతన్,
సహజ విరోధ భావమును మరచి
దాపున చేరెను వన్యమృగమ్ములున్,
మాధవు గానము సాగె
సమతలమ్మునన్ పారెడి గంగవోలె నాగకుండన్,
ప్రేమకు శాంతికిన్ దక్క
మరి దేనికి చోటు లేదచట బృందవనమ్మునన్!
సకల ప్రాణతతికిన్/నూపిరిలోన నూపిరియైనవాడు,
గానము నాపె నొక్కతరి / ఊపిరి పీల్చు నిమిత్తమై,
మృగములన్నియు నూపిరిపీల్చుటాపె
నొకింత స్వామి కోసమై,
అనిమిషులైన గోపికల్ కనుగాంచిరి
మాధవు మన్మథ రూపమున్!
ఒక పరి పర్వత శ్రేణులన్నురుకు
గంగమ చేసెడి షడ్జమ స్వరములు,
ఒకపరి సైకత స్థలుల పారెడి
దేవనది చేసెడి దివ్య స్వరములు,
ఒక పరి పంటకాలువగ పారెడి
గంగమ చేసెడి గల్లలల సరిగమలు,
వినిపించెను మాధవుడూదు
మురళి స్వరంబుల మధురిమలీనుచున్!
మాధవు వేణుగానము చెవులంబడి
నేరుగ హృదయంబు జేరి,
ప్రాణుల దేహములంబారు
జీవ ప్రవాహంబునన్ గలసి,
పారెను సెలయేరులై, యేరులై /మహానదీమ తల్లులై,
ప్రతి అణువుకు తెలిసెనప్పుడు
నువు, నే న్వేర్గాము ఒక్కరేయనిన్!

**-అవధానుల జగన్నాథరావు**

## సహజ యంత్రం

సూర్యున్ని నిద్రలేపి
బయట పడ్తాడతడు
మూసిన తలుపులు
అతని రాకతో కిర్రుమంటాయి
రాత్రంతా ఒంటరి దిగాలైన ఆ బడి
తల్లిని చుట్టుకునే లేగదూడలా..
చెదిరిన గదుల ముంగురులను
సవరించి ముస్తాబు చేస్తాడు
పోక్కిలైన మైదానాన్ని
చక్కగా చదును చేస్తాడు
ఇంతలో యూనిఫాంల గంజి పెళపెళలు
తుడిచిన మైకుసెట్టులోంచి
అసెంబ్లీలో జాతీయ వర్షం కురుస్తుంది
గంట గోరువెచ్చని
మంటలా మోగుతుంది
మొక్కల పుష్పాలకు
రెక్కలు మొలిచి హెచ్ఎం బల్లపైకి
ఎగిరి వస్తాయి
మువ్వన్నెల జెండా
అతన్ని చూడగానే రెపరెపలాడుతుంది
ల్యాబులా, లైబ్రరీ పుస్తకాలు
కంప్యూటరూ కప్పుకున్న
దుమ్ము దుప్పట్లను లాగేస్తాడు
ఆవరణలోని చెట్ల భాష
అతనికి మాత్రమే అర్థమవుతుంది
నల్ల బల్లలు మరింత నల్లబడి
తెల్లదనం కోసం తపిస్తాయి
ఫైళ్లను తలచిక్కులు తీసేంత
జాగ్రత్తగా సవరిస్తాడు
పాఠాలతో అలసిన
మా నోళ్లకు ఇన్ని ఛాయనీళ్లు ధారపోస్తాడు
ఈ సహజ యంత్రం పేరు
అటెండరే
కానీ మా పిల్లలందరికి
అతడు అఫ్జలన్న
అఫ్జల్ లేకపోతే
ఆ బడి నిజంగా ఒక అనాథ

-సుజాత నాంపల్లి

ఇంత చాయిబొట్టు తాగి ఓ బిందెడు నీళ్లు నెత్తిన పెట్టుకొని బోరుబాట పట్టిండు చలపతి. మోటరు నడవక చాలా రోజులయ్యింది గదా! వాచరు అటిటు అయ్యి గొట్టంల నీళ్లు పోయినా, ఇబ్బంది కావద్దని.

ఊల్లె శిదం ఆగకుంట సక్కగ బోరు కాడతేలిండు. మోటరు చాలు చేసి బిల్లకు నీళ్లు పారిచ్చిండు. అది మొదలు... లేసిందగ్గర నుంచి కూరగాయలతోటే.

దుక్కి దున్నిండు. ఒక్కడే... ఎప్పుడన్నా తోడొస్తే సుమతమ్మను తీసుకొని బోదెలు పోసిండు. మల్లోనాడు మొగడు పెండ్లాలు, పదో తరగతి పరీచ్చ ఇచ్చిన బిడ్డను యెంటేసుకొని బెండగింజలు నాటిండు. ఇంత టమాట నారు బోసిండు.

ఇద్దరాలు మొగలు అగ్గికురుస్తున్నా ఆయాస పడకుంట బెండతోటను సాదుకుండ్రు. టమాట చెట్లను కాపాడుకుండ్రు. హైబ్రేడు ఇత్తనాలు గదా ఆరు వారాలకు పిందెపడ్డది.

ఇంగ చలపతి సంబూరం ఇంతంత కాదు. సుమ తమ్మ మురిపెం చెప్పనలవి కాదు. పిందెపడ్డ నాలుగు దినాలకు బెండ కాయలు ఏపుకొచ్చినయ్. తొట్టి తొలి రోజు కూరొండుకొని 'మన కష్టం, మన తోటల కాసినయ్... ఎంత రుచిగుందమా' అనుకుంట లొట్ట లేసుకుంట తిన్నడు. ఈ కూరగాయల తోట మీదపడి చలపతి ఊరిని కూడా మర్చిపోయిండు. ఎవలన్న కలిసి ఏంది ఈ మండే ఎండల... అడ్డంవడ్డా దిక్కులేదు అంటే రైతు పుట్క పుట్టిందే కష్టం చేస్తందుకు గదా. దానికి ఎండ వాన అంటే ఎట్ల బతుకుతం అని నవ్వుకుంట చెప్పిండు.

'బేస్తవారం నల్లగొండ అంగడి. రేవు తెంపుదామమా అన్నడు చలపతి.

అన్నట్లుగానే పోయిండు. బారెడు పొద్దెక్కేయాళ్లకు రొండు బస్తాల బెండకాయలు, రొండు గంపల టమా టాలు తెంపిండ్రు, ఎక్కడియక్కడ సదిరి బోరుగుంట కాడున్న యాపచెట్లు కింద పెట్టిండు.

'ఎండ ముదిర్తే కష్టం. ఇంత సద్దిబువ్వతిని ఆటోల ఏసుకొని పో' అన్నది సుమతమ్మ.

ఉరికినట్టే ఇంటికిపోయి ఆటో మాట్లాడుకుండు. వంద రూపాయలు ఆటో కిరాయి. దగ్గర పట్ల బస్సు కూడా లేదు. దరిద్ర ఎర్రెగూడానికి బస్సు కూడానా. కూరగాయలు ఏసుకొని అట్లనే ముషంపల్లి మీదంగపడి నల్లగొండ బాటపట్టిండు.

భాస్కర టాకీసు కాడికొచ్చింది ఆటో.

'ఇంగో ఎంకన్నా ఆ ఎడమరోకు తిప్పు ఆటో. రైతు బజారుకు పోదాం' అన్నడు చలపతి ఆటో పిలగానితోటి. ఆటో రైతు బజారుకు చేరింది. రైతు బజారంత అప్పుడే పీనిగలేసిన ఇల్లోలిగుంది. దుకాణా లన్ని ఖాళీగున్నయ్. ఒకలిద్దరు దుకాణాలల్ల నాలుగు రకాల కూరగాయలు పెట్టుకొని కూసుండ్రు.

చలపతి బిత్తర చూపులు చూసిన ఎంకన్న 'ఈ నడుమ రాలేదా ఏంది రైతు బజారుకు అట్టజూస్తున్నవ్' అన్నడు.

చలపతి తేరుకోక ముందే 'చంద్రబాబు ఆర్బా టంగా రైతుబజారు కట్టిండు. ఎందుకు సాయదప్పిన కట్టుడు. మొదట్నుంచి కూరగాయల అంగడి అంటే... కాంగ్రెస్ ఆఫీసు పక్కనేగదా. ఈయన ఈడ రైతుబజారు కడితే.. ఎవడొస్తడు కూరగాయలు కొనటానికి. ఆర్నెళ్లకు మల్ల మొదటికొచ్చె. రైతుబజారు మొకం జూసే దిక్కులేకుంటాయె' అన్నడు.

చలపతి రైతుబజారులో ఉన్న దుకాణపోల్లను తేరిపార జూసిండు. ఆళ్లు రైతులు కారు. మారు బేరగాళ్లు. రైతుబజార్లలో రైతులు కూసొని అమ్మింది ఎన్నడని. అయినా రైతులు అమ్ముకునే పరిస్థితి ఉందా, అంతా బ్రోకర్‌గాల్లేనాయె.

చలపతికి దయ్యంపట్టినట్టయ్యింది.

'ఇక్కడ ఎవడు కొనడు. మారు బేరగాడు కూడ రాడు. ఆ పొయ్యేదేందో అంగడికి పోతేనే మేలు' అన్నడు ఎంకన్న.

చలపతి ఉసూరు మనుకుంట ఆటో ఎక్కిండు.

ఆటో పాత అంగట్ల ఆగింది. ఓ పక్కకు ఆటో అంగడి సాంతంకలె తిరిగిండు తెలిసిన మొకాలేమన్న కనిపిస్తయా అని. ఓ మూల దుకాణంల దొడ్డుకాళ్ల రామయ్య కూసుండు. ఆయన ఎర్రగూడెం ఎల మాయినే. కూటికెల్లక బతుకు దెరువు కోసం నల్లగొండ కొచ్చిండు అయిదారేండ్ల కింద. ఆ పని ఈ పని చేసి ఆకరికి కమీషన్ ఏజెంటు కాడ గుమస్తాగా చేరిండు.

చలపతి దగ్గరికి పోయి 'కక్కయా బాగున్నవా' అని పలకరించిండు. దొడ్డుకాళ్లాయిన సావునవ్వు నవ్విండు బదులుగా.

'బెండ కాయలు, టమాటాలు ఉన్నయే' అన్నడు.

'ఆటోల తెచ్చినవా ఈడదించుమరి' అన్నడు.

ఆటో వచ్చి ఆగింది. బస్తాలు, గంపలు దించి అక్కడపెట్టిండు. కమీషన్ ఏజెంటు రసూల్ పట్టి పట్టి చూసి నాలుగు రూపాయలు బెండ, ఐదు రూపాయలు

# సుభంగా రాలేదు మనకు స్వాతంత్ర్యం

మన వీరపుత్రులు ఎందరో వారి
వాడి- కరవాలాలతో కదన భూమిని దున్ని
ఆ నేల రాలిన వారి తలలను
వారు మనకందించిన 'ఫల'సాయమే
నేటి మన ఈ 'స్వాతంత్ర్యం!'

○ ○ ○

'ఉరి తీయబడిన ఎందరో మహావీరుల ప్రాణాలతో
ఊపిరి పోసుకున్నదే... మన స్వాతంత్ర్యం

○ ○ ○

మనలను విడగొట్టి - చెడగొట్టి, కొల్లగొట్టే
'తెల్ల'పాలన మనవల్ల కాదని వారిని
(ఆంగ్లేయులను)
వెళ్ళగొట్టి.. మనం చేపట్టిన పగ్గాల పేరే
స్వాతంత్ర్యం

○ ○ ○

బానిసగా తెల్లవారి చేతుల్లో తల్లడిల్లుతున్న
మన తల్లిని ఆగస్టు 15, 1947 తెల్లవారే సరికి
పోరి-పోరి తెచ్చుకున్నాం అందరం - మన దరికి
అందుకే ఇది పండుగ మనందరికీ
రాబోయే తరతరాల వారికీ

○ ○ ○

అఖిల భారత ఖండం
(ఆనాటి) నుంచీ ఆసేతు హిమాచలం
'తెల్ల'గాలి వదిలి చల్లగాలి పీల్చుకుంటున్నది...
దీని పేరే స్వాతంత్ర్యం

○ ○ ○

నిరంకుశం పోయి 'ఓట్లు' అనే
'అంకుశం' మన చేతికొచ్చింది - దీన్ని
మనచేతికిచ్చిందే స్వాతంత్ర్యం
దీన్ని సరిగా వాడుకొందాము
స్వాతంత్ర్యాన్ని కాపాడుకొందాము

-బి.యం.పి.సింగ్

టమాట అన్నడు.

చలపతి ఆలోచిస్తుంటే 'లోకం మీద దరే ఆలోచించేది లేదు' అన్నడు రామయ్య.

చలపతి దమ్మెత్తికుంట కాంటేపిచ్చిండు. పైసలు జేబులేసుకొని ఆటో ఎక్కిండు.

చలపతికి కొంత సంబూరంగానే ఉంది. 'ఎండలు ముదురుతుంటే కూరగాయలు రావు. ధర పలుకు తదిలే. చెట్టు ముదిరితే కాత కూడా పెరుగుతుంది.' రామయ్య మాటలు ధైర్యాన్నిచ్చినయ్. పెట్టుబడి ఎల్లంగ కష్టం మందం మిగలకపోతయా అన్న ఆశతో ఇల్లు చేరిండు.

❖ ❖ ❖

దినం తప్పించి దినం బెండకాయలు... నాలుగు దినాల కోపాలి టమాట... తెంపుడు అంగట్లె అమ్ముడు... చలపతికి శిదం తీరిక లేకుంట అయ్యింది.

ఓ వారం గడిసిందో లేదో బెండకాయ పుచ్చు మొదలయ్యింది. టమాటా మీద మచ్చ, మల్ల పురుగుల మందు డబ్బాలు పట్టుకొచ్చి సల్లిండు. నాలుగైదు దఫాలు పొయ్యుంటడు అంగడికి.

ఆటో కిరాయిలు పోను ఇంతంత చేతులపడ్డా అది పురుగు మందుకే సరిపోయింది..

ధర పలుకక పోతదా, నాలుగురాళ్లు యెనకేసుకోక పోతనా అన్న ఆశ చలపతికుంది.

బెండ, టమాటా మంచి బలువుగా కాయడం మొదలు పెట్టింది.

ఓనాడు ఆటో నిండ కూరగాయలు ఏసుకొని అంగడి చేరిండు. ఆటో కదులుతుంటే సుమతమ్మ బలే కుశాలు పడ్డది. ఈ దెబ్బతో ఇత్తనాల పెట్టుబడి చేతుల బడ్డా ఇక మీద ఒచ్చేది చే సంచిల దోపుకోవచ్చు అనుకుంది.

ఎప్పటోలిగనే ఆటో దొడ్డుగాల్లాయన దుకాణం ముందల ఆగింది. కూరగాయలు దించిండు. కమీషను ఏజెండు, దొడ్డకాల్లాయన కొసకంటితో చూసినట్లుగా కూడా అనిపించలే.

'నాలుగుసార్లు వచ్చేసరికి కొడుకులకు అలుసైపోయినట్టుంది ఎట్టయినా ఈడికే వొస్తడని. అందుకే అంజానా కొడుతుండ్రు' అనుకుండు చలపతి.

'కక్కయ్య కాంటెయ్యే' అన్నడు చలపతి.

దొడ్డుగాల్లాయన ఏజెంటు దిక్కు చూసిండు. ఏజెంటు మరోసారి అటు ఇటు సూసి 'మార్కెట్ లేదు. కొనేం జేసుకోను' అని దీర్ఘం దీసిండు.

చలపతికి మండింది. అగ్గికురుస్తున్నా పండించి ఈయనకు కూడా అలుసై పోతిగదా అనుకుండు.

ఇంతల్ల దొడ్డకాల్లాయన నరాయించి, 'చూస్తున్నవుగా... ఒక్కలు కూడా అంగడికి వస్తలేరు. ఇంతకు ముందు వచ్చినప్పుడు ఇట్టనే ఉందా...' అని నీల్లు నమిలిండు.

చలపతి దిక్కులు చూసి 'ఏమన్న పిడుగు పడ్డదా ఏంది. కట్టగట్టుకుననట్లు ఎందుకు బంద్దైతరు' అన్నడు.

'పిడుగే పడ్డది పెద్దకాలేజి కాడ సూపర్ మార్కెట్ పడ్డది. ఇయాల్టికి వారం. ఉప్పు, మిర్పకాయలు, పండ్లు, ఫలాలు సర్వం అమ్ముతుండ్రు. చుట్టుపక్కల చిల్లర దుకాణపోల్లు నెత్తిన తడిగుడ్డేసుకుండ్రు. జనం మర్లో జాతర మర్లో అని చిన్నోడు పెద్దోడు చెడిబతికినోడు, బతికి చెడ్డోడు దొంగలు, ఉద్యమాలు చేసెటోల్లు అంత ఆ మార్కెట్‌కే పోతుండ్రు. కరివేపాకైనా ఆన్నే కొంటుండ్రు.'

కమీషన్ ఏజెంటు రసూల్ మొకం చేతులతో

## అమ్మనేనా?

ఇంతకీ నువ్వెవరివి?
కంటేనే అమ్మంటారు
ప్రేమను పంచినా అమ్మవుతారు
సర్రేగోట్ మదర్‌గా
నన్ను కనిపెట్టిన యంత్రానివౌతున్నావు
పుట్టకముందే నీకు సంపాదించిపెట్టాను
తల్లి రుణం తీరిందనుకోనా?
ఎక్కడో పెరిగి అక్కడక్కడా తిరుగుతూ
ఏ సిగ్నల్ దగ్గరో
నిస్సహాయంగా చాపిన నీ అరచేతిలోకి
కారు అద్దం దించి కాసోకదాన్ని
విసిరేస్తానేమోనని భయంగా ఉందమ్మా!
వెలిసిపోయిన నీ యింటి గోడపై
ఫోటోగా మిగిలిన నా బోసి నవ్వుల్ని చూసి
నీ కళ్ళ తడి మసకేసినప్పుడైనా
నీది కాకుండా పోయిన నీ బిడ్డ కోసం
కన్న పేగు కదలకుండా ఉంటుందా?

*(అద్దె అమ్మలకు అంకితంగా)*

–డా॥ సి. భవానీదేవి

తుడ్చుకొని టోపి సదురుకుంట...

'ఏమున్నది సాబ్. బతుకులు బర్బాద్ అయ్యే కాలమొచ్చింది. ఇంకో సూపర్ మార్కెట్ కూడ పడ్తదంట. అప్పుడు మేము రోడ్లమీద పడాలే' అన్నడు.

చలపతికి దిక్కుతోచకుంట అయ్యింది. రసూలే మల్ల చెపుతుండు. 'పోరగాని సంది ఈ బేరం చేస్తున్న. అయ్య, అమ్మ, పెండ్లం, నలుగురు పిల్లలు. ఏం పెట్టి సాద్దును. రోడ్ల మీద పడి అడక్కతినే కాలమొచ్చింది. నేనే కాదు ఈ అంగట్లో ఏజెంట్లు, గుమస్తాలకు ఒక్కరికి కూడా బతుకుదెరువుండదు. ఇదే పరిస్థితి ఉంటే అల్లాడి సస్తం.'

రామయ్య అంతా ఇంటుండు దివాలిగా. కరువుకు ఊరిడ్సిన. నాలుగైదేండ్ల బట్టి ఈ అంగట్లె గుమస్తాగ చేస్తున్న. ఏదో కూటికెల్లుతుంది. ఇప్పుడు ఈ గండం ఒచ్చిపడ్డది. ఈడ దుకాణమే నడవనప్పుడు ఇంగనా గుమస్తాగిరి ఏడ మిగులుతది.'

రామయ్యకు దుక్కం పొంగుకొస్తుంది. చలపతి నోటమాట పడిపోయినట్టు నిలబడ్డడు. ఆలోచనలు కందిరీగలలోలిగ జుమ్మంటున్నయ్.

'రైతులు కూడా నోట్లె యేలు పెట్టుకోవల్సిందే. ఇంకో నాలుగు దినాలు ఇట్ల నడస్తది. తరువాత సూపర్ మార్కెటోల్లే రైతులతో మాట్లాడుకుంటరు. ఆల్లే ఇత్తనాలు, పురుగు మందులిస్తరు. పంట కొంటరు. గుంట రొండుగుంటలున్న బక్క రైతు ఊరగాయలు కూడా మర్చిపోవల్సిందే' రామయ్య అంగట్లె ఆ నోట ఈ నోట ఇన్న మాటలు చెపుతుండు.

'చిల్లర దుకాణదారులు, కమీషన్ ఏజెంట్లు, గుమస్తాలు, బక్క రైతులు... ఇంత మంది బతుకులు రోడ్డు మీద పడుతుంటే సర్కారు ఏం చేస్తుంది' చలపతి అమాయకంగా అడిగిండు.

సర్కారు ఆదుకుంటదన్న ఆశ ఆయన గొంతులో వినపడ్డది.

'ఊకుంటదా ఎందుకు ఊకుంటది. ఇంకో రొండు సూపర్ మార్కెట్లకు మోరేస్తది. మన బతుకు మీద దెబ్బలేస్తది.'

రామయ్య మాటలు వినుకుంట చలపతి తాను తెచ్చిన కూరగాయల దిక్కు చూసిండు. తన కష్టం తన చెమట, తన సొమ్ము... ఎండకు ఆవిరైతున్నట్లుగా అనిపించింది.

ఆకాశం విరిగి మీద పడ్డట్లు అయ్యింది.

■

# మనమంతా ఒక్కటే

చెట్టునాటిన వాళ్లు
చెదురు మదురు కన్పిస్తున్నారు గానీ
చెట్టు పేరు చెప్పుకుని / కాయలమ్ముకునేవాళ్లే
స్వంత జండా పట్టుకుని
గొంతు చించుకుంటున్నారు
తెచ్చుకున్న స్వాతంత్ర్యాన్ని
స్వార్థపరులంతా కలిసి/సంచుల్లో నింపుకుంటున్నారు
ముప్పూటలా మెక్కుతూనే
మునుపటిలా మూల్గుతున్నారు
స్వాతంత్ర్యం సంపాదించుకున్న దేశం
చాలా చాలా సాధించింది/అగ్రరాజ్యాల జాబితాలో
హుందాగా తానొకటయింది
పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో
పకడ్బందీగా ప్లాన్ చేసుకునీ
విద్యా, వైద్య, సాంకేతిక రంగాల్లో
విప్లవాత్మక మార్పులు సాధించింది.
ఏ దేశమేగినా, ఎందు కాలిడినా
భరత భూమిని పొగిడే/యువతనే కన్పిస్తున్నా
ఆటుపోట్లు అధికంగానే వుంటున్నాయి
వెన్నుపోట్లు పెరుగుతునే వున్నాయి
చేతివృత్తులు గిలగిలా కొట్టుకుంటున్నా
ప్రపంచీకరణ పంచన/మనమూ చేరుకుంటున్నాం
మనమేమిటో మరిచిపోతున్నాం
మన దేశం, మన జాతీ అని
మన స్ఫూర్తిగా మననం చేసుకుంటే
కుత్సిత, కుతంత్రాలూ/కుహనా సంస్కారుల నుండి,
కిరాయి తొత్తుల నుండీ/ఇంటి దొంగల నుండీ
మళ్లీ మన దేశాన్ని/భద్రంగా కాపాడుకోవచ్చు
జారిపోతున్న నైతిక విలువల్నీ
బజారు పాలు కానీకుండా
సజావుగా కాపాడుకోవచ్చు
నిర్వీర్యమవుతున్న యువతను
నిద్రలేపి జాగృతపరచాలి/దేశం గురించి సందేశమిచ్చీ
దేశాన్ని కాపాడుకోమనాలి
మన దేశం, మన జండా అంటూ
గర్వంగా పాడుకోమనాలి/కుల మతాల చిచ్చు రాకుండా
అందరం ఒకటవ్వాలి/ మనందరం ఒకటే అనాలి

-కన్నోజు లక్ష్మీకాంతం